# ఏసిబి దాడులు

- ఐదుగురు వ్యక్తులు అరెస్ట్
- పాల్వంచ మున్సిపాలిటీలో టిపిఎస్ రమణి, మరో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి
- భద్రాచలం పిఎస్‌లో ఎస్సై, కానిస్టేబుల్, ప్రైవేటు టెక్నీషియన్





2 లో

ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 19 | ఏప్రిల్ | 2024
పేజీలు 8

## రాజా రామచంద్ర మహారాజుకి..

# ఘన పట్టాభిషేకం





- రాజలీవీతో దర్శనమిచ్చిన రామయ్య తండ్రి
- భక్తుల రామ నామ స్మరణలతో మార్మోగిన భద్రగిరి
- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఏలుకో శ్రీరామా... మమ్మేలుకో వయ్యా ... అంటూ భక్తుల జయ జయ ధ్వనాల నడుమ జగమేలే స్వామి రాజా రామచంద్ర మహారాజుని పట్టాభిషేకం గురువారం పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఘనంగా జరిగింది. మంగళవాయిధ్యాలు, వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ మిథిలా స్టేడియం రామచంద్ర ప్రభువుల వారి పట్టాభిషేకానికి వేధికైంది. ఈ వేడుకను కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో ఆ ప్రాంగణమంతా రామనామ స్మరణతో మార్మోగగా, భక్తిభావం ఉట్టిపడింది. ఈ వేడుకలో రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ పాల్గొని

మిగతా 2లో..

## పార్లమెంటు ఎన్నికలకు

# నోటిఫికేషన్



- తొలి రోజు ఒకే నామినేషన్
- ఖమ్మంకు వ్యయ పరిశీలకులు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి గురువారం స్థానిక కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. గురువారం నుంచి ఈనెల 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు

మిగతా 2లో..

## బోనకల్ కేంద్రంగా

# ఫైనాన్స్ దోపిడీ..!

- అప్పు తీసుకున్నారా ఇక వేధింపులే
- శృతి మించుతున్న ఏజెంట్ల ఆగడాలు



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ కేంద్రంగా ఫైనాన్స్ దోపిడీ శృతి మించుతుంది. అధిక వడ్డీలు వేసి వేధింపులకు గురి చేస్తున్న ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం నోరు మెడపడం లేదు. పోలీసులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. కనీసం ఫైనాన్స్ సంస్థ పేరు తెలియకుండా మైక్రో ఫైనాన్స్ పేరుతో జలగల్లా పీడిస్తున్నారు. ప్రజల అవసరాలు ముఖ్యంగా మహిళల ఆర్థిక

మిగతా 2లో..

## రాజా రామచంద్ర మహారాజుకి..

# ఘన పట్టాభిషేకం





(మొదటిపేజీ తరువాయి)

స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. తెల్లవారు ఝామున 4 గం.లకు ఆలయం తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ చేసి, ఆరాధన,నివేదన సమర్పించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. దేవాది దేవుడు అంతరాలయం నుండి ప్రత్యేక పల్లకీలో మిథిలా స్టేడియానికి రాగ, స్వామి కోసం వేయి కళ్లతో ఎదురుచుసున్న నయనాలు ఆనంద భాష్పాలను జారవిడిచాయి. భక్తుల కోలాట నృత్యాలు, మంగళవాయిధ్యాల నడుమ తమ ఇష్టదైవాన్ని రాజవీధిలో కనులారా చూసిన భక్తులు ఒక్క సారిగా తన్మయత్వానికి లోనై జై శ్రీరాం... జగమేలా రామా... జయజయ రామా... అంటూ పెద్దపెట్టున స్మరణ చేయడంతో మిథిలా స్టేడియం ప్రాంగణం పునీతమైంది. దారి పొడవునా స్వామివారి ప్రత్యేక పల్లకీని తాకేందుకు భక్తులు ఎగబడ్డారు. మిథిలా స్టేడియంలో రాజాధిరాజు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సింహాసనంపై సీతారామ ఉత్సవ మూర్తులను ఆశీనులు చేశారు. ఇందులో భాగంగా ముందుగా నదీ, సముద్ర జలాలతో నిండిన కళశాలను రుత్వికులు తమ శిరస్సులపై పెట్టుకుని కళ్యాణ మంపడానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామికి ఆరాధాన, నివేదిన సమర్పించి పంచ, నక్షత్ర హారతులు పట్టారు. విశ్వక్షేనపూజ, పుణ్యాహావచనం నిర్వహించారు. పూజకు వినియోగించే ద్రవ్యాలతో పాటు వస్త్ర, సామాగ్రిని సంప్రోక్షణ చేసి పట్టాభిషేకం నిర్వహించే రుత్వికులకు వస్త్రధానం చేశారు. నదీ, సముద్ర జలాలతో మండపాన్ని కూడా సంప్రోక్షణ చేశారు. స్వామివారికి పాదుకలు, రాజముద్రికను సమర్పించారు. అదే విధంగా రామదాసు చేయించిన పచ్చల, చింతాకు పతకాలతో పాటు రాజదండాన్ని సమర్పించారు. స్వామివారి ఖడ్గం, రామమాడ, సుదర్శన చక్రాలు,ముత్యాలహారం, కిరీటాన్ని పవిత్ర జలాలతో సంప్రోక్షణ చేశారు. రాష్ట్రప్రభుత్వం తరుపున గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇందులో భాగంగా పుణ్యజలాలను భక్తులపై చిలుకరించారు. ఈ జలాలను భక్తులపై చల్లడం ద్వారా సకల పాపాలు హారించుకుపోతాయని భక్తుల అపార నమ్మకం. దీంతో ఆ పుణ్య జాలాలు వారిపై పడేలా భక్తులు ఆసక్తి కనబరిచారు. స్వామివారికి కిరీటాన్ని అలంకరించి పట్టాభిషేక క్రతువును వైభవోపేతంగా నిర్వహించారు. మిథిలా స్టేడియంలో పూజాధికార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రత్యేక పల్లకీలో స్వామివారు గర్భగుడికి చేరుకున్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం తరుపున గవర్నర్ ...**

రాష్ట్ర ప్రభుత్వం తరుపున గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇందు కోసం ఆయన గురువారం హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో వచ్చారు. ఐటిసి పిఎస్‌పిడి అతిథి గృహానికి తొలూత చేరుకున్న ఆయన అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా ఆలయానికి వచ్చారు. ఆలయ ఇఓ ఎల్ రమాదేవి ఆలయంలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గర్భగుడిలోని స్వామికి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభం వద్ద నమస్కరించారు. ఆలయ ప్రాంగణంలోని సుదర్శన చక్రం విశిష్టతను అర్చకులు గవర్నర్‌కు వివరించారు. ఆలయం తరుపున ఆయనకు షాలుకా కప్పి మెమోంటోతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవాదాయ ధర్మాదాయ, పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా, ఎస్‌పి రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**ముందురోజు ఘనంగా కళ్యాణం...**

లోక కళ్యాణార్ధం శ్రీ సీతారాముల కళ్యాణం మిథిలా స్టేడియంలోని శిల్ప కళాశోభితమైన కళ్యాణ మండపంలో బుధవారం వైభవంగా జరిగింది. ఈ వేడుకను కనులారా వీక్షించేందుకు దేశ నలు మూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సరిగ్గా 12 గం.లకు అభిజిత్ లగ్నంలో సిగ్గులొలక బోస్తున్న సీతమ్మ తల్లి మెడలో రామయ్య తండ్రి మాంగళ్య ధారణ చేశారు. ప్రభుత్వం తరుపున సీతారాములకు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి దంపతులు సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ లతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం, శృంగేరి పీఠం వారు వస్త్రాలను సమర్పించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ,సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండ సురేఖ తదితరులు సామాన్య భక్తుల్లా స్వామివారి కళ్యాణానికి హాజరయ్యారు. రాబోయే రోజుల్లో మంచి వర్షాలు పడి రాష్ట్ర సుభిక్షంగా ఉండాని రాముల వారిని కోరుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజాపక్షం కు తెలిపారు.

# వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి





పరిశీలకులు అరుణ్ ప్రసాత్, శంకర నంద్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు తెలిపారు. గురువారం వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తో కలిసి లోక్‌సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ మరియు మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్ మాట్లాడుతూ డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిఘాకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి టీములని కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిఘా బృందాలకు సిసి కెమెరాలు, జిపిఎస్ ట్యాగ్ సిస్టం అమర్చి కంట్రోల్ రూము లో ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ , 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం నాటికి సి విజిల్ ద్వారా 38 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ ద్వారా 64 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ మరియు మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రచార ఖర్చును అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్, సిపివో ఎ. శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# ఏసిబి దాడులు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో గురువారం ఏసిబి దాడులు జరిగాయి. పాల్వంచ మున్సిపల్ ఆఫీస్‌లో ఒకరు, భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఓ ఎస్సైతో పాటు కానిస్టేబుల్ ఏసిబి అధికారులకు చిక్కారు. వివరాల ప్రకారం, పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రమణి బుధవారం ఏసిబి వలలో చిక్కారు. పాల్వంచకు చెందిన కాంపెల్లి కనకేష్ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనుమతులు ఇచ్చేందుకు రూ.15 వేలు లంచం అడిగారు. దీంతో లంచం ఇవ్వడం ఇవ్వలేని కనకేష్ ఏసిబి అధికారులను ఆశ్రయించారు. ఏసిబి డిఎస్‌పి రమేష్ ఆధ్వర్యంలో దాడిచేసి లంచం తీసుకుంటుండగా టిపిఎస్ రమణి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రసన్న కుమార్ ను రెండ్ హ్యాండేడ్‌గా పట్టుకున్నారు. భద్రాచలం పట్టణం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసు, కానిస్టేబుల్ శంకర్, సిసి కెమోరా ప్రైవేటు టిక్నీషియన్ నవీన్‌లను ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ కేసు విషయంలో వ్యక్తి వద్ద నుండి రూ.20 వేలు డిమాండ్ చేయడంలో సదరు వ్యక్తులు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. వారివద్ద నుండి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు.

# బోనకల్ కేంద్రంగా ఫైనాన్స్ దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

అవసరాలను దృష్టిలోఉంచుకుని వీళ్లు రుణం పేరిట సహాయం అందిస్తామంటూనే జలగల్లా పీడిస్తున్నారు. ఐదారుగురు కలిసి గ్రూపుగా ఏర్పడితే తాము రుణమిస్తామంటూ దీనికి ఎటువంటి నిబంధనలు అవసరం లేదంటూనే రక రకాల నిబంధనలు పెట్టి ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు. అవసరం కొద్ది అప్పు తీసుకుని సకాలంలో చెల్లించక పోతే తెల్లవారక ముందే ఇంటి ముందు కూర్చోవడం, రక రకాల హెచ్చరికలు చేయడం ఆ ఫైనాన్స్ సంస్థ ఏజెంట్లు మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం జరుగుతుంది. బోనకల్‌లోని జగ్గయ్యపేట రోడ్డులో వృద్దాశ్రమం ఎదురుగా నిర్వహించే ఈ సంస్థ ఆగడాలు రోజు రోజుకు శృతిమించుతున్నాయి. ఇటీవల కాలంలో వరంగల్ ఐజి రంగనాథ్ మైక్రో ఫైనాన్స్ పై అధిక వడ్డీ వ్యాపారుల పై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రజలు సైతం మైక్రో ఫైనాన్స్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విషయం విధితమే. పోలీసుల హెచ్చరికను కూడా లెక్కచేయకుండా అధిక వడ్డీల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న ఈ సంస్థ పై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సంస్థ నిర్వహకునికి ఫోన్ చేస్తే అవును అధిక వడ్డీలకు ఇస్తాం ఇష్టమైన వారే తీసుకుంటారు, ఇందుకు మా సంస్థ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. మీకు రుణం కావాలంటే తీసుకోండి సంస్థ పేరు, ఇతర వివరాలు మీకు ఎందుకంటు దురుసుగా సమాధానమిచ్చారు. కానీ ఈ సంస్థ బాధితులు అధిక వడ్డీ చెల్లించక లేకపోతున్నామని వాపోతున్నారు. ఊరు,పేరు లేకుండా అధిక వడ్డీలతో వ్యాపారం చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న ఈ సంస్థ పై పూర్తి విచారణ జరిపి బాధితులకు అండగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్



(మొదటిపేజీ తరువాయి)

స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 21 ఆదివారం మినహా మిగిలిన ఏడు రోజులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎదుట నామినేషన్లు దాఖలు చేయవచ్చునని ఆయన తెలిపారు. 26వ తేదీ ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన జరుగుతుందని ఉప సంహారణకు ఈనెల 29 వరకు అవకాశం ఉందన్నారు. 28న సెలవు దినం కావడంతో 27, 29న ఉపసంహారించుకోవచ్చునన్నారు.

**తొలి రోజు ఒక నామినేషన్....**

నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే ఖమ్మం పార్లమెంటు ఆదార్ పార్టీ అభ్యర్థిగా కుక్కల నాగయ్య నామినేషన్ దాఖలు చేశారు. ముదిగొండ మండలం గంధసిరి గ్రామానికి చెందిన కుక్కల నాగయ్య రిటర్నింగ్ అధికారి కలెక్టర్‌కు నామినేషన్ అందజేశారు.

**ఖమ్మంకు హాజరైన వ్యయ పరిశీలకులు....**

లోక్‌సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకరనంద్ మిశ్రలు గురువారం వ్యయ పరిశీలకులుగా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం కలెక్టరేట్ చేరుకున్న వీరికి కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన విపి గౌతమ్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ నిబంధనల మేరకు పని చేస్తామని వారు తెలిపారు.

# నామకు బీఫాం అందజేసిన కెసిఆర్



**-కేటీఆర్‌తో జిల్లా నేతల సమావేశం**
**-హాజరైన వద్దిరాజు, పువ్వాడ, మధు తదితరులు**

ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం పార్టీ అధినేత కేసిఆర్ నుంచి బిఫాం అందు కున్నారు. బిఫాం తో పాటు ఎన్నికల ప్రచార వ్యయానికి సంబంధించిన చెక్కును కూడా కేసిఆర్ తెలంగాణ భవన్‌లో నామకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన నాయకులతో సభలు, సమావేశాలు, గ్రూప్ మీటింగ్‌లు, రోడ్డు షోలు, ప్రెస్‌మీట్‌లు, సోషల్ మీడియా ప్రచారం పై ఖమ్మం పార్లమెంటు నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ప్రచార కార్యక్ర మంలో రైతాంగ సమస్యలనే ప్రధాన ఎజెండాగా ప్రచారం చేయాలని కేసిఆర్ సూచించారు. అనంతరం నాయకులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంఎల్‌సి తాతా మధుసూదన్, జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరా కుల నాగభూషయ్య, పార్టీ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, బొమ్మెర రామ్మూర్తి, శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూములపై అక్రమార్కుల కన్ను



**-రక్షణ చర్యలు చేపట్టండి**
**-ఇన్సాఫ్ నేత సలాం డిమాండ్**

ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం కార్పోరే షన్ పరిధిలోని గొల్లగూడెం వక్ఫ్ భూము లపై అక్రమార్కుల కన్ను పడిందని పెరిగిన భూ ధరలను దృష్టిలో ఉంచుకుని ఆక్రమణ లకు పాల్పడుతున్నారని ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం ఆరోపించారు. ఏదో ఒక పేరుతో భూములను ఆక్రమించుకుని నిర్మా ణాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సర్వే నెం. 397, 421, 424, 422, 426, 427 నుంచి 432 వరకు 73 ఎకరాల స్థలం గొల్లగూడెం వక్ఫ్ పరిధిలో ఉందని అనేక సార్లు గత ప్రభుత్వాలు సర్వేలు నిర్వహించి నిర్ధారణ చేయడం జరిగిందన్నారు. ఐదు ఎకరాల్లో ఖబరస్తాన్, 17 ఎకరాల్లో ఈద్గా కు హద్దులు నిర్ణయించడం జరిగిందని సలాం తెలిపారు. కొంత మంది కులం పేరుతో కార్యాలయాలు కట్టి చుట్టు పక్కల ప్రాంతాలన్ని బై నెంబర్లతో కబ్జా చేశారని, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకొందరి కన్ను వక్ఫ్ భూములపై పడిందని అభివృద్ధి పేరుతో పెత్తనం చేస్తూ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని సలాం తెలిపారు. స్థానికులు ఈ విష యమై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గొల్ల గూడెం వక్ఫ్ భూముల్లో పేద ముస్లింలకు కేటాయించాలని 2006లో నే వక్ఫ్ బోర్డు స్పష్టం చేసినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ఉన్న భూములన్ని నిబంధనల ప్రకారం ముస్లిం మైనార్టీలకు నివాస స్థలాలుగా కేటాయించాలన్నారు. ముతా వలి వ్యవస్థను రద్దు చేయాలని సలాం డిమాండ్ చేశారు.

# చెక్‌డాం పేరుతో భూమిని తవ్వారని రైతుల ఆందోళన



ప్రజాపక్షం/సుజాతనగర్: సుజాతనగర్ మండలంలోని లక్ష్మీ దేవి పల్లి వంతెన వద్ద ఎదుల వాగుపై ఆరు కోట్ల రూపాయలతో నీటి పారుదల శాఖ అధికారులు నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణ పనులను నిలిపివేయా లని రైతులు ఆందోళన చేస్తున్నారు. 2.3 మీటర్ల ఎత్తులో 100 మీటర్ల వెడల్పుతో కడుతున్న చెక్ డ్యామ్ వలన నీరు నిల్వ ఉండటంతో పక్కన ఉన్న పంట పొలాలకు ప్రమాదం పొంచి ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లప్పుడూ వాగులో నీరు నిల్వ ఉండడం వలన వాగు అవ తల వైపు ఉన్న పంట పొలాలకు వెళ్లడానికి దారి అవకాశం ఉండదని తమకు దారి చూపించాలని 200 ఎకరాల పంట పొలాలకు నష్టం జరు గుతుందన్నారు. ప్రకృతి సంపదను, చెట్లను జెసిబిల యంత్రాల సహా యంతో తొలగించడంతో అక్కడ అంతా ఎడారిగా మారుతుంది అన్నారు. స్థానిక రైతు బిజెపి నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ తనకు తెలియకుండా తన పంట భూమిని యంత్రాలతో సుమారు 20 అడుగుల లోతు త్రవ్వి మట్టిని బయటకు తరలించారని మండిపడ్డారు. స్థానిక రైతులను అభిప్రాయం తెలుసుకోకుండా అధికా రులు బడా కాంట్రాక్టర్లు కలిసి తమ పంట పొలాలను నాశనం చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నష్టం కలిగించే చెక్ డ్యామ్ పను లను నిలిపివేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. స్థానిక రైతులు కొండే కృష్ణ గుర్రం పెరుమళ్ళ, ఆకుల సత్యనారాయణ, గుర్రం వెంకన్న, ఆకుల వెంకటాద్రి, ఆకుల రాంబాబు, గద్దం రామారావు, గుర్రం రాములు, బొడ్డు శ్యాంసుందర్, ఇంకా సరిహద్దు రైతులు తమ భూములకు నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

## మద్యం షాపు వద్ద ఘర్షణ

**-బీరు బాటిల్‌తో దాడి**

ప్రజాపక్షం/ నేలకొండపల్లి : పాత కక్షల నేప థ్యంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణ దాడికి దారి తీసింది. ఓ యువకుడు బీరు బాటిల్‌తో మరో యువకుని తల పగలగొట్టడమే గాక పొడవ డంతో అతని పరిస్థితి విషమంగా మారింది. వివరా ల్లోకి వెళితే... మండల పరిధిలోని రాజేశ్వర పురం వైన్ షాపు వద్ద బుధవారం రాత్రి శ్రీరామ నవమి సందర్భంగా ఘర్షణ చోటు చేసుకుంది. ఆంధ్రాలో నివాసం ఉంటున్న హరిబాబు అనే వంట మేస్త్రి గ్రామంలో అన్నదానం సందర్భంగా వంట చేసేం దుకు వచ్చాడు. వంట పూర్తయిన తర్వాత హరిబాబు వైన్ షాపు వద్దకు వెళ్లగా అక్కడ ఉన్న ఇద్దరు యువ కులకు అతనికి మధ్య ఘర్షణ జరిగింది. దీనితో వెంకటరత్నం అనే వ్యక్తి హరిబాబు తలపై బీరు బాటి ల్‌తో కొట్టి కడుపులో పొడిచాడు. నేలకొండపల్లి ఆసు పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## మదన్‌లాల్‌పై అసత్యప్రచారం చేస్తున్న రాములునాయక్

ప్రజాపక్షం/కారేపల్లి: మాజీ దిశా కమిటీ మెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ కావాలని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత మదన్‌లాల్‌పై రాజకీయంగా ఎదుర్కోలేక రాములునాయక్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. మొన్నటి ఎలక్షన్‌లో ఎవరికి ఓటు వేశారు. వాళ్ళ ఆత్మ పరిశీలన చేసుకోగలరు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి ఇవాళ పార్టీ గుర్తొస్తుందా. రేపు దమ్ముంటే ఏ సెంటర్ అయిన పార్టీలకతీతంగా రాములునాయక్ వర్గమా, మదన్‌లాల్ వర్గమా బల ప్రదర్శన చేసుకుందాం. ఎవరి క్యాడర్ ఎవరికి ఎక్కువ ఉంటే వారికి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఇవ్వాలి. మదన్‌లాల్ అప్పులు ఉన్నాయని, అప్పులు తీర్చుకోవడానికి మళ్లీ తిరుగుతున్నారు అని చెప్పుతున్నారు. కదా గత ఐదు సంవత్సరాలు ఎటువంటి పదవి లేకున్నా పార్టీ ఏది ఆదేశిస్తే పార్టీ అన్ని కార్యక్రమాలను వేల మంది జనాను పోగు చేసి జిల్లాలో ఏ శాసనసభ్యులు చేయని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసిన ఘనత మాజీ శాసనసభ్యులు మదన్‌లాల్‌కి దక్కుతుంది. నియోజకవర్గంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఒక్క సమస్య వచ్చినా నేనున్నానని భరోసా కల్పించిన వ్యక్తి మదన్‌లాల్. వైరా నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కు ఎవరైనా ఉన్నారంటే అది ఒక మదన్‌లాల్. మొన్నటి ఎలక్షన్‌లో ఓడిపోయిన కూడా మరుసటి రోజు నుండే ప్రజల్లో తిరుగుతున్న ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక మదన్‌లాల్‌కి అప్పు కావాలంటే మదన్‌లాల్ అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు అప్పు తీసుకోవడానికి రెడీగా ఉన్నారా చెప్పడం జరిగింది.

## కలెక్టర్‌ను కలిసిన కల్లూరు ఆర్డీవో



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కల్లూరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. రాజేం దర్ జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం రాజేందర్ కల్లూరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను నూతన కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## తొలి రోజు ఒక నామినేషన్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గంలో తొలి రోజు ఒక నామినేషన్ స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ఆదార్ పార్టీ తరుపున కుక్కల నాగయ్య ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ తెలిపారు.

## జిల్లాకు ఇద్దరు వ్యయ పరిశీలకుల రాక



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : లోక్‌సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాకు కేటాయించిన ఇద్దరు వ్యయ పరిశీ లకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ స్వామి, శంకర నంద్ మిశ్రాలు గురువారం జిల్లాకు చేరు కున్నారు. వ్యయ పరిశీలకులు నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్ స్వా గతం పలికి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. ఎన్నికల సంఘం మార్గ దర్శకాల మేరకు విధులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు తెలిపారు.

## బిజెపి ఇంటింటా ప్రచారం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోదరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని పాపటపల్లి గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలో బూత్ స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లను కలిసి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటేరు మోహన్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కాంపాటి వెంకన్న, నాయకులు నర్సింహారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ కార్యక్రమం ప్రారంభం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వర ప్రదాత షిర్డి సాయి మందిర్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాంధీచౌక్‌లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద బాటసారుల కోసం షిర్డి సాయి మందిర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఎంపి వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ ప్రారంభించారు. వేసవి దృష్ట్యా వారం రోజుల పాటు మజ్జిగ వితరణ కార్యక్రమం ఉంటుందని రోజుకు 1200 మందికి మజ్జిగ వితరణ జరుగుతుందని దాతలు వేములపల్లి వెంకటేశ్వర్రావు, సామ్రాజ్యలక్ష్మి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్రావు, సామ్రాజ్యలక్ష్మి దంపతులు అతిథులను సన్మానించారు.

## వట్టిపోయిన చేతి పంపులు



ప్రజాపక్షం/కల్లూరు: మండే ఎండలకు చేతిపంపులు భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో చేతిపంపులు వట్టిపోతున్నాయి. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో మండే ఎండ లకు భూగర్భ జలాలు అడు గంటి పోవటంతో చేతు పంపుల నుంచి ఎంత కొట్టిన నీరు రాక పోవడంతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కల్లూరు మండల పరిధిలోని ఎర్ర బంజర, తాళ్లూరు, మర్లపాడు, తెలగారం, యజ్ఞ నారాయణపురం, రఘునాథగూడెం, చంద్రు పట్ల, బత్తులపల్లి, కప్పల బంధం , ముగ్గు వెంకటాపురం తదితర గ్రామాలలో చేతిపంపులు ఒట్టి పోయాయి. మండలంలో 760 చేతిపంపులు ఉండగా సుమారుగా 20 బోర్లు లలో నీరు రాక నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## కల్లూరు ఆర్డీవోగా రాజేందర్ గౌడ్



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు నూతన ఆర్డీవో గా ఎల్ రాజేందర్ గౌడ్ గురువారం కల్లూరు ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయనకు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఆయన నారాయణపేట లోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై కల్లూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు పై ప్రత్యేక దృష్టి ప్రశాంతంగా ఎన్నికలు జరిపించేందుకు మరియు ప్రజలకు సేవలు అందించేందుకు అందుబాటు లో ఉండి సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు.

## హ్యాపీ కిడ్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం రూర ల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గల హ్యాపీకిడ్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. యూకేజీ విద్యార్థులు ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీకి,5వ తరగతి విద్యార్థులు ఆపై చదువులకు ప్రమోట్ అవుతున్నందున పట్టాలను అందించారు. నల్లనికోటు,టోపీ ధరించి వేదికపై విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో అందుకోవడం అద్భుతఘట్టంగా అక్కడ కనిపించింది. కార్యక్రమంలో కరస్పాండెట్ దుర్గ, ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేట వెంకటేశ్వర్లుగౌ డ్, తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్, టీచర్లు ఆశాజ్యోతి, అమూల్య, కవిత, రాధిక, రాజేశ్వరి, కళ్యాణి, శారద పాల్గొన్నారు.

## పరామర్శలు..ఆశీర్వాదాలు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని పోలెపల్లి గ్రామం సమీప మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్ ఫంక్షన్‌హాల్, మరిపెడ బంగ్లాలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్‌క్రాస్‌రోడ్‌లో ఇటీవల మృతి చెందిన వనపెంటి నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గల తమ్మినేని సుబ్బయ్యభవన్(సిపిఐఎం)పార్టీ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. దీనిన ఏదులాపురం సిపిఎం పార్టీ గ్రామశాఖ, సామియో సంస్థ అధినేత ఊరడి విజయ్, జివికె మార్కెటింగ్ అధినేతలు గద్దం వీరబాబు, గద్దం ఉమేష్, బివిఆర్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు బొడ్డు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, మండల ఇంచార్జ్ ఊరడి సుదర్శన్‌రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు అనీష్, వేర్పుల జయప్రసాదరావు, ఏపూరి ఉపేందర్(సిఎం), పొన్నెకంటి వంశీ, మామిళ్ల పవన్ రెడ్డి, నవిలా లక్ష్మి నారాయణ, సూరంనేని శ్రీకాంత్, బచ్చలకూరి వంశీ, మురళి, ఉదయ్, వెంకటేశ్వర్లు, సాయి, ఉదయ్, వినయ్, నాగరాజు, మధు, నాగరాజు, రాజేష్, మున్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పోకలగూడెం గ్రామానికి చెందిన బానోత్ హనుమ తనకు గల దుక్కిటెద్దు గురువారం ఉదయం మేతకు చేనుల్లోకి వదిలిపెట్టాడు. పంట చేనుల్లో తక్కువ ఎత్తులో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రమాదవశాత్తు ఎద్దు తగిలి, అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటం విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిందని రైతు హనుమ వాపోయాడు. విద్యుత్ షాక్‌తో చనిపోయిన ఎద్దు విలువ రూ 70వేలు వరకు ఉంటుందని తెలిపారు. బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు, తోటి రైతులు కోరారు.

# దండి భాస్కర్ ఆశయాలను సాధిద్దాం

**ఘనంగా భాస్కర్ 8వ వర్ధంతి**
**- పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు**







**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** తను నమ్మిన ఎర్రజెండా కోసం తుది శ్వాస వరకు పనిచేసిన కామ్రేడ్,,దండి భాస్కర్ ఆశయాలను సాధించిన నాడే మనం అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలోని ఆయన స్మారక స్థూపం వద్ద 8వ వర్ధంతి వేడులకలను సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నరసింహారావు ఆవిష్కరించారు. అలాగే చిత్రపటానికి సిపిఐ శ్రేణులు, నాయకులు పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ...సిపిఐ పార్టీ నాయకుడిగా,జర్నలిస్టుగా ఈ ప్రాంతంలో భాస్కర్ చేసిన సేవలు వెల కట్టలేనివన్నారు. ప్రజల తలలో నాలుకలా ఉంటూ ఎవ్వరికి ఏకష్టం వచ్చినా అది తన కష్టంగా భుజాన ఎత్తుకొని పరిష్కరించేవాడన్నారు. పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపి పేదల పక్షపాతిగా చిరస్థాయిలో నిలిచిపోయాడన్నారు. పేద ప్రజల అండ ఎర్రజెండానేనని దానితో వారికి న్యాయం దక్కుతుందని ఎప్పుడు రెపరెపలాడించాలని చెప్పేవాడన్నారు. ఆ మాటలను ఆదర్శంగా తీసుకొని ప్రజలు, నాయకులు ఎన్ని అధికారా అవాంతరాలు ఎదురైన జెండా వన్నెను తగ్గనివ్వకుండా పనిచేస్తుండటం స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం మారాజు మిల్క్ ప్రోప్‌రైటర్,దండి భాస్కర్ అభిమాని బియ్యాల రాజు మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్(సోదరుడు), రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, యడ్లపల్లి శంకరయ్య, బానోత్ రాంకోటి, ఐఏఎల్ జాతీయ నాయకులు ఓరుగంటి శేషగిరి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఏదులాపురం సొసైటీ డైరెక్టర్ పాసంగుల చందర్‌రావు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల కార్యవర్గ సభ్యులు మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, రాయల అప్పయ్య, వెంపటి సురేందర్, దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి రాము,గణపరపు వీరన్న, మేళ్లచెర్వు వీరబాబు, గురవయ్య, వెంకన్న, రవి, బ్రహ్మం, యువజనసంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మేళ్లచెర్వు సురేష్, రెబ్బ గొండ్ల గోపి, పానమాకుల కృపాకర్, ఆనంద్, పాల్వీ శ్రీను, సీనియర్‌జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, తొలిమలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య, కాంగ్రెస్ పాలేరునియోజక వర్గ యువజన ఉపాధ్యక్షులు భూక్య సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

# నేడు తాండ్ర వినోదరావు నామినేషన్

**- హాజరుకానున్న దేశరక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావు నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దాఖలు చేయనున్న నామినేషన్‌కు కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని, ఆ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్ రోడ్డులో గల బిజెపి కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాకతో ఈ కార్యక్రమం ఓ చారిత్రత్మక ఘట్టంగా నిలవబోతుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలంత మరోమారు మోడీ ప్రధాని కావాలని ముక్త కంఠంతో ఆశీర్వదిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు కనగాల వెంకటరామయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, బిజెపి మండల అధ్యక్షులు భట్టు నాగరాజు, నాయకులు బొడ్డుపల్లి ప్రసాద్, బజ్జూరి మల్లారెడ్డి, మన్నే కృష్ణారావు, వీరెల్లి లక్ష్మయ్య, కన్నేటి కోటయ్య, బెల్లం మురళి, లంకపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి జాతరకు ముస్తాబైన ఆలయం





**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి తిరుపతమ్మ గోపయ్యల కళ్యాణ మహోత్సవ జాత. ప్రముఖ ఆధ్యాత్మిక విద్యావేత్త మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈసందర్భంగా ఆయన కమిటీ నిర్వాహకులు ఆలయంను అత్యంత సుందరంగా విద్యుత్ దీపాలంకరణతో జాతరకు సిద్ధం చేశారు. జాతర వివరాలు 19 ఏప్రిల్ 2024 నుంచి 23 ఏప్రిల్ 2024 వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ జాతర జరుగుతుందని, 23వ తేదీ మంగళవారం రోజున తెల్లవారుజామున 5 గంటలకు అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం ఉదయం 10 గంటలకు బద్దె గొర్రె కార్యక్రమం 11గంటలకు గోపయ్య, తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహించబడుతుందని, ఈ జాతర జరిగే ఐదు రోజులు సాయంకాల సమయంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ప్రజలందరూ కూడా ఈకార్యక్రమాలకు హాజరూ ఈ జాతరను విజయవంతం చేయవలసిందిగా ఆలయ ప్రధాన పూజారి కలసాని పుల్లయ్య తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహణకు ఇనపనూరి రాంబాబు, చిట్టిబొమ్మల కోటేశ్వరరావు, చల్లా పెద్ద లక్ష్మ ణరావు, హరి, పానుగంటి రాఘవులు, చల్లా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు పండుగలు దోహదం

**ఐక్యంగా ఉత్సవాలు జరుపుకొని మతసామరస్యాన్ని చాటుదాం**
**-శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని**





**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకొని వాటిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఏటా జరుపుకునే పండుగలు, ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణం, లక్ష్మీ దేవిప్లి, చుంచుపల్లి మండలాల పరిధిలోని రామా టాకీస్ ఏరియా, రుద్రంపూర్, గౌతంపుర్, రామాంజనేయకాలనీ, ఎంజి రోడ్డు, పంజాబ్ గడ్డ, రామవరం, గాంధికాలనీ, నాగయ్య గడ్డ, సర్వారం, చుంచుపల్లి తదితర బస్తీలు గ్రామాల్లో బుధవారం జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగలన్ని కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతో పాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కులమతాలు, ఆచార వ్యవహారాలు వేరైనా గమ్యం ఒక్కటేనని, ప్రతిఒక్కరూ సోదరభావంతో మెలగాలని, ఈర్ష ద్వేషాలతో దూరంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక భారతదేశంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ తద్వారా దేశఅభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులు, సంస్థల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణీ, మహా అన్నదాన కార్యక్రమాలను కూనంనేని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి.మల్లికార్జున్ రావు, జి.వీరస్వామి, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

# భానుడు భగభగ.. ప్రజలు విలవిల..!

**-పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు**
**-కొబ్బరి బోండాలు, శీతల పానీయాలకు భలేగిరాకీ**



**ప్రజాపక్షం/కరకగూడెం:** వేసవి కాలం రానే వచ్చింది, సూరీడు భగభగమంటూ సెగలు కక్కుతున్నాడు. మండల వాసులు ఉక్కపోతతో అల్లాడుతు న్నారు. కరకగూడెం మండలంలో వగటి ఉష్ణోగ్రతలు పెరగటంతో, ఉదయం గం. 11లకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు కొబ్బరి బోండాలు, జ్యూస్ సెంట ర్లను ఆశ్రయిస్తున్నారు. మండలంలో గత సంవత్సర కాలంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలతో నిండిన చెరువులు సైతం ఎండల కారణంగా ఇప్పటికే ఇంకిపోతున్నాయి. ప్రజలు ఎండల తాకిడికి ఉదయం గం. 11.00లకే ఇళ్ళకు వెళ్ళిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. సాయంత్రం గం. 500 వరకు జనం రోడ్ల మీదకు వచ్చేందుకు జంకుతున్నారు. కూలీ పనులు, చిరు వ్యాపారులు, ఉపాధి కూలీలు ఎండలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**గ్రామాల్లో ఏర్పడిన నీటి కొరత...**

వేసవి సమీపిస్తుండటంతో గ్రామాల్లో నీటి కొరత ఏర్పడింది. గ్రామపంచాయితీలలో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొంది. త్రాగునీటి కొరతతో పాటు పశుపక్ష్యాదులకు తాగేందుకు నీరు లేకపోవడంతో చెరువుల బాట పడుతున్నాయి. చెరువుల్లో కూడా అంతంత మాత్రమే గానీ నీటి సౌకర్యం ఉండడం లేదు. జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే జంతువుల ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని పశువైద్య అధికారి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

**శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ..**

వేసవి సమీపించడంతో మండల పరిధిలోని ప్రజలు కొన్ని శీతల పానీయముల దుకాణాముల ముందు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా చేసుకుంటున్న శీతల పానీయాల వ్యాపారులు రంగు రంగులు ఫ్లేక్సీలతో వినియోగదారులను ఆకర్షిస్తూ ఆరోగ్యానికి హానికరమైన కెమికల్స్ తో తయారుచేస్తున్నారనే ఆరో పణలు వస్తున్నాయి. కావున ప్రజలు రంగులను చూసి మోసపోకుండా ఆరోగ్యానికి మేలు చేసే పలు పోషకాలు ఉన్నటువంటి పండ్ల రసాలను, కొబ్బరినీళ్ళను సేవించాలని వైద్యులు సూచిస్తున్నారు.

**కొబ్బరి బోండాలు, పుచ్చకాయలకు పెరిగిన గిరాకీ...**

వేసవి తాపం పెరగటంతో కొబ్బరి బోండాలకు, పుచ్చకాయలకు డిమాండ్ పెరిగింది. గత ఫిబ్రవరి నెల వరకు కొబ్బరి నీళ్ళు లీటర్ రూ. 80/లు, రూ. 70/లు ఉండగా ప్రస్తుతం రూ.130/ల నుండి రూ. 100/ల వరకు విక్రయిస్తున్నారు. వీటితో పాటు పండ్ల రసాలు సేవించేందుకు జ్యూస్ షాపుల ముందు క్యూ కడుతున్నారు.

**చలివేంద్రాల దగ్గర కూల్ వాటర్ వాడాలి...**

వ్యాపార లావాదేవీల నిమిత్తం, అధికారంలో ఉన్న వారి కోసం ప్రజలు పట్టణానికి వస్తుంటారు. ఈ క్రమంలో దంచి కొడుతున్న ఎండలు, ముదిరిపో తున్న ఉక్కపోత దృష్ట్యా రద్దీ ఎక్కువగా ఉండే వ్యాపార సముహాల దగ్గర చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని, పెరిగిన ఎండలతో భరించలేక పోతున్న పలువురు ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టిసి బస్సు, లారీ ఢీ

**ప్రయాణికులకు తప్పిన ప్రమాదం**



**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** ఆర్టిసి బస్సు, లారీ ఢీకొన్న ఘటన మండల పరిధిలోని పైనంపల్లి వద్ద చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న టోల్‌గేట్ దగ్గర బస్సు, లారీ ఢీకొన్నాయి. లారీ ఢీకొనడంతో బస్సులోని ప్రయాణికులు కేకలు వేశారు. ఖమ్మం డిపోకు చెందిన బస్సు కోదాడ నుంచి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బస్సు, లారీ రెండింటి ముందు భాగాలు దెబ్బతిన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**చిన్నారి కంటికి గుచ్చుకున్న పిన్నీసు...**

తోటి పిల్లలతో ఆటాడుకుంటుండగా ప్రమాదవశాత్తు కంటి రెప్పకు పిన్నీసు గుచ్చుకున్న సంఘటన గురువారం నాచేపల్లిలో చోటు చేసుకుంది. పూజిత అనే చిన్నారి తోటి పిల్లలతో కలిసి ఆరుబయట ఆడుకుంటుండగా ఎడమ కంటి పై రెప్పకు పిన్నీసు బలంగా గుచ్చుకుంది. తల్లిదండ్రులు గమనించి నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా స్థానిక వైద్యులు రాజేష్ పిన్నీసును తొలగించారు. పదునైనా వస్తువులతో పిల్లలు ఆటలు ఆడుకోకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.

## 28న ఏకలవ్య ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/దమ్ముపేట:** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాల కోసం ఈనెల 28 వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు గండుగులపల్లి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ టి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన విద్యార్థులు https://tsemrs.telangana.gov.in అనే వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని, తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి తగిన నిర్ణీత సమయంలో హాజరు కావాలని కోరారు. ఈ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్ష తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యార్లగడకు పరామర్శ



**ప్రజాపక్షం/దమ్ముపేట:** ఇటీవల అనారోగ్యంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావును గురువారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురిం చి తెలుసుకొని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంధేటి చెన్నారావు, పెంకి ప్రభాకర్, కూరం బాబు, ధర్మరాజు, రాములు, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎల్ ఆధ్వర్యంలో తరగతులు

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఈనెల 20న సత్తుపల్లి కళాభారతి ఆడిటోరియంలో తరగతులు నిర్వహించనున్నట్లు ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరి రావు లు తెలిపారు. కుటుంబ న్యాయం సవరణలు అనే అంశానికి సంబంధించి తరగతులు ఉంటాయని ఈ తరగతులను బోధించడానికి సీనియర్ న్యాయవాది పి. తేజారెడ్డి, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హన్మంతరావు లు హాజరు కానున్నారని వారు తెలిపారు. న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## కోర్టు ప్రాంగణంలో బిజెపి అభ్యర్థి ప్రచారం

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఖమ్మం కోర్టు ప్రాంగణంలో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావు గురువారం న్యాయ వాదులను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, తనను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ నాయకులు హర్కార శ్రీరాంరావు, తెల్లాకుల రమేష్‌బాబు, వెంకటేశ్వర గుప్తా, రంగారావు, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువులే తమ లక్ష్యం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** నిరుపేద విద్యార్థుల చదువులే తమ లక్ష్యమని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు అన్నారు. గురు వారం చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చేయూత ట్రస్ట్ పెట్టి అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొంది ప్రజల ఆదరణ పొందుతుందని గ్రామ పెద్దలు అన్నారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వేళల్లో బుక్స్ కొనుక్కొని చదువుకునే పరిస్థితి లేకపోవడంతో చాలా మంది చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఆర్థిక స్తోమత లేక చదువును మధ్యలోనే ఆపుతున్నారని అలాంటి నిరుపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో బంజర్ గ్రామంలో ఒక గ్రంథాల నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ ఛైర్మన్ లక్ష్మీ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, గ్రామస్తులు కైపు సుబ్బిరామిరెడ్డి, మేడం లక్ష్మీ నారాయణరెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, మేడం పుల్లారెడ్డి, యన్నం వెంకటేశ్వర్లు, బత్తిన కరిమెళ్ళ బాబు, పొక్కుల రవి, తమ్మినేని శ్రీనివాసరావు, నేస్తం ట్రస్ట్ ఛైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, చేయూత ట్రస్ట్ సభ్యులు కైపు నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, బి వెంకటరామిరెడ్డి, అనీఫ్, బొబ్బల వెంకటరామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, సాయి, బాలు, కామిరెడ్డి వెంకటరెడ్డి,పాల్గొన్నారు.

## సమాజ సేవలో ఆర్ఎంపిలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బూర్గంపాడు మండల గ్రామీణ వైద్యులు భక్తులకు తమ వంతు సేవ చేయాలనే సంకల్పంతో సారపాక గ్రామంలోని బూర్గంపాడు రోడ్డులో షామియానాను ఏర్పాటు చేసి భక్తులకు పులిహోర ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, పానకం, మంచినీరు ప్యాకెట్లు అందజేశారు. వచ్చి పోయే భక్తులకు వాహనాలలో వెళ్లే వారికి వాహనాలు ఆపి కూడా పులిహోర, పానకం, మంచినీరు, మజ్జిగ అందించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు ముందుకు వస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యులు జిల్లా అధ్యక్షులు కే కృష్ణ, విష్ణువర్ధన్, ఇల్లంగి లాలయ్య, లింగయ్య, రాజు, మల్లేశ్వరరావు, రవి, కృష్ణయ్య, దాసు చారి, ముజాఫర్, ప్రసాద్, విజయ్, రాజేష్, సాజల్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేక చేపలు మృత్యువాత



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : చెరువులు, కుంటల్లో నీరు లేక చేపలు, చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి పోసిన చేపలు మృత్యువాత పడుతుండడంతో మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఆదుకోవాలని మత్స్యకారుల వేడుకోలు

రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో గల కొత్త చెరువులో నీరు లేక చేపలు, చేప పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, వేసవి దృష్ట్యా ఎండలు బాగా ఉండడంతో చెరువుల్లో నీరు సరిగ్గా లేక ఎండ వేడిమికి చేపలు మృతిచెందాయి. 57 మంది మత్స్యకారులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయలు బయట అప్పులు తెచ్చి చేప పిల్లలను పోశారు. ఇప్పుడు ఆ చేప పిల్లలు చెరువులో నీరు లేక మృత్యువాత పడ్డాయి. నీరు లేక చేపలు ఎండిపోతున్నాయని మత్స్యకారులు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని నీటి వసతి కోసం చెరువులో బోర్లు వేయించాలని కోరుతున్నారు.

# స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** కారేపల్లి నివాసి బానోత్ చిన్నకోటి మంగమ్మల చిన్న కుమారుడు ఎన్ఆర్ఐ బానోత్ వంశీకృష్ణ, దివ్యశ్రీల గారాలపట్టి చిరంజీవి మౌక్తిక నైరా మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆళ్లపల్లి మండల విద్యాధికారి పెండకట్ల కృష్ణయ్య చేతుల మీదుగా ఆళ్లపల్లి మండలంలోని మార్కోడు కాంప్లెక్స్ పరిధిలోని ఎంపిపిఎస్ చంద్రాపురం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు స్పోర్ట్స్ టిషర్ట్స్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కోడు కాంప్లెర్స్ హెచ్ఎం బానోత్ బాబులాల్, ఆళ్లపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శాంతరావు, ఎంపిపిఎస్ ఆళ్లపల్లి హెచ్ఎం భూక్యా రమేష్, ఎంపిపిఎస్ కర్నెగూడెం హెచ్ఎం భూక్యా సురేష్, ఎంపిపిఎస్ చంద్రాపురం హెచ్ఎం ఆంగోత్ రమేష్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన చంద్రాపురం గ్రామంలోని విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇక్కడి విద్యార్థులకు స్పోర్ట్స్ టిషర్ట్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మా అందరి తరుపున దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ అమెరికాలో మొదటి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న చిన్నారి మౌక్తిక నైరాకు మా అందరి తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

# అబాకస్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అబాకస్‌లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రైమరీ లెవల్ విద్యార్థులకు అబాకస్ విభాగంలో జూనియర్, సీనియర్ స్థాయిలలో ఒకటి నుంచి నాలుగు కేటగిరీలకు సంబంధించి విద్యార్థులు చూపిన ప్రతిభకు గాను మొదటి, ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. స్టార్ జూనియర్ లెవల్ రెండులో మొదటి బహుమతి కె. నిహాల్ రాజ్, రెండవ బహుమతి లాలిని గెలుచుకున్నారని అదేవిధంగా జూనియర్ లెవల్ 4 కేటగిరిలో మొదటి బహుమతి హర్షితరెడ్డి, రెండవ బహుమతి ఎం. శర్వాన్స్ గెలుచుకున్నారు. బి. అభినవ్ పార్థు మొదటి బహుమతి, ఎండి షఫాన్ రెండవ బహుమతి గెలుచుకున్నారు. యస్. జశ్వంత్ మొదటి బహుమతి, నికిలేష్ రెండవ బహుమతి, మనీషా మూడవ బహుమతి గెలుచుకున్నారు. సీనియర్ లెవల్ 2లో టి. జోయనా మొదటి బహుమతి, కె. సాత్విక్ రెండవ బహుమతి, జి. మహేష్ మూడవ బహుమతి గెలుచుకున్నారు. జోనల్ లెవల్ ఒకటవ తరగతి విద్యార్థి కె. కనిష్ట, అభినవ్ పార్థు కన్సలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ బహుమతులను అందజేశారు. గణితం సులభంగా నేర్చుకోవడం కోసం అబాకస్ ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బహుమతులు అందుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, అశోక్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మంచినీటి కోసం మండల పరిషత్ ఎదుట ధర్నా



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బెండాలపాడు గ్రామ శివారు గొత్తికోయల గ్రామం ( ఎర్రబోడు) గ్రామస్తులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిని మండల పరిషత్ కార్యాలయ ఇన్‌చార్జ్‌కి వినతిని సమర్పించారు. ఈసందర్భంగా గొత్తికోయలు మాట్లాడుతూ గ్రామంలో 47 కుటుంబాలకు త్రాగునీరు లేక అడవిలో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు తెలియజేసిన పట్టించుకోవడ లేదన్నారు. గ్రామంలో త్రాగునీటి అవసరాల కోసం బారుబావిని మంజూరి చేయాలన్నారు. సమస్యను పరిష్కరించకుంటే దశల వారీగా ఆందోళన చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఎర్రబోడు గ్రామస్తులు(గొత్తికోయలు) వెంకట్‌రావు, రాగవ, గణేష్, మన్ను, సింగ, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధుకి వైరా నియోజకవర్గం అంటే అంత చులకన ఎందుకు..?

**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమందుల నాగరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు వైరా నియోజకవర్గానికి అధ్యక్షుడా జిల్లాకు అర్థం కావడం లేదు. తాతా మధు కావాలని వైరా నియోజకవర్గంలో గ్రూపులను ప్రోత్సహిస్తూ మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ ఓటమి కీలకపాత్ర పోషించాడు. మాజీ శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ వర్గాన్ని అందరిని పిలిపించుకొని రహస్య ప్రదేశంలో మీటింగ్ పెట్టుకొని మదన్‌లాల్‌కు వ్యతిరేకంగా పనిచేయాలని చెప్పడం జరిగింది. తాతా మధుకి ఎస్టీ నియోజకవర్గం అంటే అంత చులకన తాతా మధు మనిషి అయినటువంటి లావుడ్యా రాములునాయక్ టికెట్ రావడంతో అధిష్టానంపై ఆగ్రహించిన తాతా మధు మనసులో వర్గం అంతా కాంగ్రెస్ పార్టీకి పనిచేయాలని హుకుం జారీ చేశాడు. ఇప్పటికైనా అధికారం తక్షణమే తాతా మధుని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తొలగించి సమర్థవంతమైన నాయకత్వానికి అప్పగించాలని వేడుకుంటున్నాను. బిఆర్ఎస్ పార్టీ జిల్లాలో బ్రతకాలంటే ఉద్యమాల్లో కీలకంగా పనిచేసిన వ్యక్తులకి జిల్లా బాధ్యత అప్పగించాలని అధిష్టానాన్ని కోరుకుంటున్నాను.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈసంఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ పట్టణానికి చెందిన ప్రైవేట్ రిటైర్డ్ టీచర్ ఆత్కూర్ శ్రీ కృష్ణ చక్రపాణి(60) గురువారం తెల్లవారుజామున ఇంటి నుంచి స్కూటీపై భద్రాచల రామాలయానికి బయలుదేరారు. మార్గమధ్యంలో చంద్రుగొండ గ్రామ శివారు అయినపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై వెనుక నుంచి అతివేగంగా లారీ వచ్చి స్కూటీని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనం పడిపోయి లారీ వాహనంపై నుంచి తొక్కుకొని వెళ్ళగా అక్కడికక్కడే మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర నామినేషన్‌ను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/మధిర :** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఖమ్మం ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్‌రావు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ పరిధిలో ఉన్న మండలాల అధ్యక్షులు, జిల్లా స్థాయిల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో శుక్రవారం జరుగనున్న నామినేసన్ కార్యక్రమానికి పోలింగ్ బూత్‌ల నుండి కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివచ్చి విజయంతం చేయాలని కోరారు. బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయానికి ప్రతిఒక కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మండలాల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, వీరపనేని అప్పారావు ఆలస్యం వీరప్రసాద్, నూతక్కి వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.




# స్కూల్‌కి ఉపాధ్యాయుడు డుమ్మా..

## -అంగన్వాడీకి పరీక్షల బాధ్యత అప్పగింత






**ప్రజాపక్షం/ములకలపల్లి:** స్కూల్ ఉపాధ్యాయులు కృష్ణ పరీక్షలు పెట్టుకొని స్కూల్‌కి ఎగనామం పెట్టారు. సెలవు పెట్టి ఉంటే బాగుండేదేమో కానీ ఇలాంటిదేమీ లేకుండా స్థానికంగా ఉన్న అంగన్వాడీకి ఫోన్ చేసి మీరు పరీక్షలు నిర్వహించాలని పరీక్ష పేపర్లు విద్యార్థులకు ఇవ్వాలని కోరారు. 10గంటలు దాటిన ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీశారు. సారు రారని అంగన్వాడీకి పరీక్షల బాధ్యత అప్పగించారని చెప్పడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కమలాపురం హెచ్ఎం కెవి వచ్చి పాఠశాలలో తనిఖీ చేసి ఉపాధ్యాయుడు రాలేదని గుర్తించారు. పరీక్షలు ఆయన దగ్గరుండి రాయించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ప్రజాపక్షం/ మధిర :** ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ప్రముఖ వైద్యులు డాక్టర్ కనకపూడి అనీల్ , సోషల్ వర్కర్ సిరాజుద్దీన్ అన్నారు. గురువారం మధిర పట్టణంలో ప్రముఖ సమాజిక సేవకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో వైద్యారోగ్యశాఖ ఉద్యోగిని పంతంతి సంధ్య ఇంటి మొక్కలు నాటే కార్క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో అవసరాలకు అడవులను నరుకుతుండటంతో పాటు వాతావరణంలో ఏర్పడుతున్న కాలుష్యం వలన భూతాపం పెరిగి అధిక ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. భవిష్యత్ తరాల మనుగడకు తప్పనిసరిగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకా కరుణలియోనా తదితరులు పాల్గొన్నారు.



# తప్పిన పెను ప్రమాదం

**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** చెత్తను తగలబెట్టేందుకు రైతులు అగ్గి రాజేశారో లేక ప్రమాదవశాత్తు జరిగిందో కానీ చెత్త కాలుకుంటూ పెట్రోల్ బంక్ వైపు మంటలు వచ్చాయి. పెట్రోల్ బంకు కు అతి సమీపంలో మంటలు రావడంతో స్థానికులు ఫైరింజన్లకు ఫోన్ చేశారు. ఈ ఘటన నేలకొండపల్లి మండలంలోని కొత్త కొత్తూరు సమీపంలో జరగగా మంటలు నేలకొండపల్లిలోని పెట్రోల్ బంక్ వైపు వచ్చాయి. ఫైరింజన్లు సకాలంలో వచ్చి మంటలను ఆదుపు చేశాయి. లేకపోతే పెను ప్రమాదం జరిగి ఉండేది. పెట్రోల్ బంక్ పక్కనే పలు నివాసాలు ఉన్నాయి.



# ఫైనాన్షియల్ మాడ్యూల్‌పై సమీక్ష



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** బొగ్గుల గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్‌ను ఆన్‌లైన్ ద్వారా సమర్పించే డిడిఏసి సంస్థ అభివృద్ధి చేసిన సికెర్స్ పోర్టల్‌లో ఫైనాన్స్ మాడ్యూల్ రూపకల్పన చేయుటకు కావాల్సిన విధి విధానాలు సింగరేని సంస్థ ద్వారా కావాల్సిన సమాచారం కోసం గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి సంస్థ అధికారులతో సి డాక్ సి డాక్ సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేని డైరెక్టర్ పా ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసమావేశంలో బొగ్గు గని కార్మికుల ఉద్యోగుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్‌ను త్వరితగతిన సెటిల్ చేయుటకు కోల్ ఇండియా అనుబంధ సంస్థల అన్నింటిలో సిడాక్ సంస్థ, బెంగుళూరు వారి ద్వారా అభివృద్ధి చేసిన సికేర్ సి కేర్స్ పోర్టల్‌లో సింగరేణి ఉద్యోగుల జీతం నుండి రికవరీ అయిన సిఎంపిఎఫ్ పెన్షన్ పైకమును ఆన్‌లైన్‌లో నేరుగా సిఎంపిఎఫ్ లెడ్జర్ కార్డ్‌లో పోస్టింగ్ చేయడానికి వీలుగా ఫైనాన్షియల్ మాడ్యూల్ రూపొందించుటకు కావాల్సిన విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఫైనాన్షియల్ మాడ్యూల్ రూపొందించుటకు కావాల్సిన వివరాలను సిడాక్ డిడాక్ సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులకు, సింగరేణి అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశం అనంతరం సిడాక్ సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సింగరేణి సంస్థ చచైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్‌ను చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ఆన్‌లైన్ ద్వారా పరిష్కారం జరుగుతున్న విధానాన్ని,ఫైనాన్షియల్ మాడ్యూల్ రూపకల్పన విధి విధానాలను వివరించారు. ఈ నూతన ఫైనాన్షియల్ మాడ్యూల్ రూపకల్పనలో సింగరేణి సంస్థ నుండి కావాల్సిన ఎలాంటి వివరాలనైనా సింగరేణి సంస్థ అందించగలదని సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడాక్ ఈడి ఎస్‌డి.సురర్షన్, సిఎంపిఎఫ్ రీజనల్ కమీషనర్ హరిపచౌరి, జనరల్ మేనేజర్ పర్సనల్ వెల్ఫేర్ ఆర్‌కె.బసవయ్య, జిఎం పర్సనల్ ఐఆర్ పిఎం బి.హనుమంతరావు, జిఎం ఐటి జి.రామ్‌కుమార్‌రావు, జిఎంఎఫ్ ఏ.సుబ్బారావు, సిడాక్ జాయింట్ డైరెక్టర్ మొహిత్ వేద్, ఎం.సిద్దార్థ, సిఎంపిఎఫ్‌వో అసిస్టెంట్ కమీషనర్ ఎం.కనకమ్మ, ఏజిఎం పర్సనల్ కె.శ్రీనివాసరావు, ఏజిఎం పర్సనల్ మేనేజర్ ముకుంద, సత్యనారాయణ, ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేశ్వర్, ఈఆర్‌పి అధికారులు వేణుగోపాల్, కె.ప్రవీణ్, వి.అనిల్, సికేర్స్ పోర్టల్ కోఆర్డినేటర్ సీతారాం, ఇతర అధికారులు, సిఎంపిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో లీకైన వంట గ్యాస్

**ధైర్య సాహసాలతో ఇంట్లోకి వెళ్లి మంటలు ఆర్పేసిన తల్లా ఎస్సై**





**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడలోని కొత్తగూడెం రోడ్‌లో ఆదిత్య రైస్ మిల్ సమీపంలోని షేక్.మున్నీకు చెందిన ఇంట్లో గురువారం మధ్యాహ్నం వంటింట్లో గ్యాస్ లీకైంది. గమనించిన ఇంటి యజమాని మంటలను ఆర్పేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో పాటు గ్యాస్ పేలిద్దనే భయంతో భయాందోళనలో లబోదిబోమంటున్నారు. వెంటనే విషయాన్ని తల్లాడ ఎస్సై కొండలరావుకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై హుటాహుటిన అక్కడకు చేరకుని ఆ మంటల్లో గ్యాస్‌ను అన్‌లాక్ చేసి మంటలను అదుపులో వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో ఇంటి యజమానులు ఎస్సైకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు స్థానికులు కూడా ఎస్సైను అభినందనలు తెలిపారు. ధైర్యసాహాసాలతో ముందుకు వచ్చిన ఎస్సైకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# అదనపు ఆదాయం లక్ష్యంగా పని చేయాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** ప్రతిరోజు అదనంగా ఒక లక్ష రూపాయలు ఆదాయం తెచ్చే విధంగా డిపోలోనే ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కోరారు. గురువారం సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం డిపోలో అదనపు ఆదాయం ఒక లక్ష రూపాయలు లక్ష్యం అనే కార్యక్రమాన్ని జెండాను ఎగరవేసిన ఆమె ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం డిపోలో ప్రతిరోజు వచ్చే ఆదాయంతో పాటు అదనంగా ఒక లక్ష రూపాయలు లక్ష్యంగా అందరం పనిచేయాలని ఆమె సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ వరకు ఒక కోటి 82 లక్షల రూపాయలు సత్తుపల్లి డిపో లాభాలలో ఉన్నదని ఆమె తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు సుమారుగా రెండు కోట్ల 50 లక్షల రూపాయల లాభాలను అర్జించినట్లు ఆమె వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి బస్టాండ్లో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. వీటిపిఐఎస్ ద్వారా ప్రయాణికులకు బస్సు ఎక్కడ ఉన్నదో తెలుసుకునే సౌకర్యం కలగడం వలన డిపో వారీగా ఆదాయం పెరిగినట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ఉన్న ప్రయాణికులు అందరూ కూడా ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నాన్ ఎసి స్లీపర్, లహరి బస్సులను ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ. విజయశ్రీ, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితీ, ఆఫీస్ సూపరిండెంట్ రాములు టి ఐ త్రి పి. సుబ్బారావు , ఏడీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధురాలికి నిత్యావసర సరుకుల అందజేత



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** యువ సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లిలో ఉన్న అనాథ వృద్ధురాలికి గాయత్రి పెయింట్స్ నిర్వాహకులు శివ నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, వారానికి సరిపడా కూరగాయలు, 25 కేజీల బియ్యం, పరుపు, పాదరక్షలు చీర సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ చేతుల మీదగా అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ మాట్లాడుతూ యువసేవ సమితి చాలా కార్యక్రమాలు చేస్తూ అనేక మంది పెద్దల ప్రశంసలు పొందుతోందన్నారు. యువ సేవా సమితి సభ్యులకు నా పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ సేవాసమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, కిష్టారం యువ సేవా సమితి అధ్యక్షుడు తీగవరపు కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉబ్బన దుర్గాప్రసాద్, సభ్యులు పూర్వకంటి శ్యామ్, మల్లెల వెంకీ, పుట్ట అఖిల్, తీగవరపు చరణ్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థినికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ చింతకాని :** చింతకాని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు పద్మావతి జన్మదినం సందర్భంగా గురువారం పాఠశాలలోని దివ్యంగ విద్యార్థినికి ఆపరేషన్ నిమిత్తం రూ.10వేలు ఆర్థికసహాయం అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బియస్సి ఎంఎల్‌టి ఫలితాల్లో ప్రతిభ చూపిన సాధిక



**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** నిరుపేద కుటుంబానికి చెందిన సాధిక యూనివర్సిటీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చింది. మండల పరిధిలోని నాయుడు పేట ఇందిరమ్మ కాలనీకి చెందిన మద్దెల సాధిక గురువారం కాలేజీ యూనివర్సిటీ విడుదల చేసిన బియస్స ఎంఎల్‌టి ఫలితాలలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. సాధిక ప్రాథమిక విద్యను మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం కొత్తూరులో పూర్తి చేసింది. ఆరు నుంచి పది వరకు మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యను అభ్యసించింది. పదవ తరగతిలో 8.5 జిపిఏ సాధించింది. ఇంటర్మీడియట్ ఎంఎల్‌టి గ్రూపులో 1000 మార్కులకు గాను 934 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకును సొంతం చేసుకుంది. బియస్సి ఎంఎల్‌టి కాకతీయ మెడికల్ కళాశాల (వరంగల్)లో సీటు సాధించింది. మూడేళ్ల కోర్సు పూర్తయిన అనంతరం కాలేజీ యూనివర్సిటీ ప్రకటించిన ఫలితాలలో ఫస్ట్ క్లాస్ సాధించి మరో మారు సాధిక సత్తా చాటింది. సాధిక ప్రాథమిక విద్య మొదలు నేటి వరకు ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలోనే చదివింది. ప్రతిభ చూపిన సాధికను కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు అభినందనలు తెలిపారు.

# సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ సాధారణ ఎన్నికల లో భాగంగా సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని లోక్‌సభ ఎన్నికల జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరాం తెలిపారు. గురువారం జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు ఎల్‌డిఎం శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి సూక్ష్మ పరిశీలకులకు విధులపై అవగాహన కల్పించారు. లోక్‌సభ ఎన్నికల నిమిత్తం 270 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు ఆయన తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల వంటి వారని ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ ప్రక్రియను గమనిస్తూ ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సూక్ష్మ పరిశీలకులకు విధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్‌గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులపై దాడిని ఖండిస్తున్నాం




**ప్రజాపక్షం/వైరా:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు హేమంత్ అధ్యక్షతన స్థానిక బోడేపూడి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల నాగరాజు, కోటా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ కేంద్రంగా ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులపై మనువాద విద్యార్థి సంఘం ఏబివిపి గుండాలు నిన్న అర్ధరాత్రి అమానుష్య ప్రాంతంలో జరిగిన దాడిని ఎస్‌ఎఫ్‌ఐ వైరా డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి భయం బిజెపి విద్యార్థుల సంఘం ఏబివిపి నాయకులకు వెంటాడం వలన మానసికంగా భౌతికంగా దాడులకు తెగబడుతున్నారని, ఈ కార్యక్రమాన్ని మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో వామపక్ష విద్యార్థులే మతతత్వ అరాచక శక్తులకు ఎన్నికల సమయంలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ కేంద్రంగా ఆకతాయి విద్యార్థి సంఘాలు కేంద్ర ప్రభుత్వం అండను చూసుకొని రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలను మానుకోకపోతే భవిష్యత్తులో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యుజిసి భవన్ ముట్టడించి ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ దాడులపై విద్యార్థి యువజన విద్యావంతులు, మేధావులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, హేమంత్, జస్వంత్, గణేష్, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యమే ధ్యేయంగా ముందుకు సాగాలి

**- గవర్నర్ రాధకృష్ణన్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** రామరాజ్యమే దేశానికి రక్షణ అని గవర్నర్ రాధకృష్ణన్ అన్నారు. గురువారం రాముల వారి పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేసిన ఆయన కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. రామ నామం గొప్పదని, రామరాజ్య స్థాపనకే అంతా ముందుకు సాగాలని చెప్పారు. రామరాజ్యం అంటే ఎవ్వరికీ హాని చేయకుండా, ఎవ్వరిని ఇబ్బందులకు గురిచేయకుండా ఉండటమే అని, రామరాజ్యంలో అంతా మంచి ఉంటుందని, ప్రతీ అంశంలో సంతోషం ఉట్టి పడుతుందన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, కుటుంబాల్లో సంతోషాలు వెల్లు విరియాలని రామున్ని కోరుకున్నట్లు తెలిపారు. వీలైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఎవ్వరికీ హాని తలపెట్టవద్దని చెప్పారు. అదే రామరాజ్యమని చెప్పారు. అనంతరం ఆయన రోడ్డు మార్గం ద్వారా ఐటిసి పిఎస్‌పిడి అతిథి గృహానికి చేరుకుని భోజన విరామం అనంతరం హెలీకాప్టర్‌లో రాజ్‌భవన్‌కు చేరుకున్నారు.

# గవర్నర్‌కు ఘన స్వాగతం

**- గౌరవ వందనం**
**- ఆలయంలో ప్రత్యేక పూజలు**





**ప్రజాపక్షం/భద్రాచలం :** రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ కు భద్రాద్రిలో ఘన స్వాగతం లభించింది. స్వామివారి పట్టాభిషేక క్రతువులో పాల్గొనేందుకు ఆయన గురువారం హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో చేరుకున్నారు. స్థానిక ఐటిసి పిఎస్‌పిడి సమీపంలో ల్యాండ్ అయిన ముందుగా ఐటిసి అతిథి గృహానికి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ తోపాటు సమాచార పౌరసంబంధాలు, దేవాదాయ కమీషనర్ హనుమంతరావు, ఎస్‌పి రోహిత్ రోజ్, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్‌లు పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. జిల్లా పోలీస్ శాఖ తరుపున ఎస్‌పి ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించారు. అనంతరం భద్రాచలం చేరుకుని ప్రత్యేక పూజలు చేసి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. ఐటిసి పిఎస్‌పిడి అతిథి గృహంలో కాసేపు విశ్రాంతి తీసుకున్న ఆయన సాయంత్రం తిరుగు ప్రయాణమైన రాజ్‌భవన్‌కు చేరుకున్నారు.

# ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి

**-ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీస్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని , నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50వేలకు మించి నగదు తీసుకు వెళ్లరాదని పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 15 ఎఫ్‌ఎస్టి , రెండు ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, ఎనిమిది ఇంటర్ డిస్ట్రిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. 24X7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు. రాత్రి 10.30 నుండి 11 గంటల లోపు ఖచ్చితంగా వ్యాపార, వాణిజ్య దుకాణాలు, అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, పబ్లిక్ న్యూసెన్స్, రాత్రి సమయాల్లో సమయానికి మించి షాపులు తెరవడం, పుట్టినరోజు పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డంపెట్టి న్యూసెన్స్ చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించే వారిపై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే పోలీస్ అధికారులను ఆదేశించామని తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ రాత్రి వేళల్లో వీధుల్లో సంచరించడం, ఇతర వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతవరణాన్ని భంగం కలిగించే హిస్టరీ షీట్లపై నిరంతరం నిఘా పెట్టాలని ఆదేశించారు.

# నేడు బిజెపి అభ్యర్థి నామినేషన్

**-హాజరు కానున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు బిజెపి నేతలు తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంతి రాజ్‌నాథ్ సింగ్ హాజరు కానున్నారని వారు తెలిపారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో అభ్యర్థి తాండ్ర వినోదరావు మాట్లాడుతూ ఖమ్మంలో అపూర్వ ఆదరణ లభిస్తుందని ఇక్కడ గెలుపు ఖాయమన్నారు. నామినేషన్ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారని ఈ సందర్భంగా పటేల్ మైదానం నుంచి పెవిలియన్ మైదానం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రెండు వేల మంది కళా బృందాలు పాల్గొంటాయని రాజ్‌నాథ్ సింగ్ తో పాటు బిజెపి నాయకులు డాక్టర్ లక్ష్మణ్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ముదిగొండలో ఆరు కేజీల గంజాయి పట్టివేత

**-పోలీసుల అదుపులో ఎనిమిది మంది..?**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మంజిల్లా ముదిగొండ మండలంలో ఆరు కేజీల గంజాయిని గురువారం స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... ముదిగొండ మండల పరిధిలోని సువర్ణాపురం శ్రీలక్ష్మి నర్సింహాస్వామి గుట్ట సమీపంలో గంజాయి క్రయ విక్రయం జరుగుతుందన్న సమాచారంతో స్థానిక ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఎనిమిది మంది యువకులను అదుపులో తీసుకున్నట్లు సమాచారం. కారేపల్లి మండలంకు చెందిన ఓ వ్యక్తి గంజాయి వ్యాపారం నిర్వహిస్తూ స్థానిక యువకులకు విక్రయించే సమయంలో పోలీసులు దాడి చేశారు. కారేపల్లి మండలంకు చెందిన గంజాయి వ్యాపారితో పాటు ముదిగొండకు చెందిన ముగ్గురు, సువర్ణాపురంకు చెందిన నలుగురు ఈ ఘటనలో పట్టుబడ్డారు. విషయం తెలుసుకున్న రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డిలు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# ఏహెచ్‌పిఎస్ నేతకు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వైద్యంకోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎజెన్సీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుదయవాది, దళిత ఉద్యమకారుడు బొమ్మెర శ్రీనివాస్‌కు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆర్థిక సాయం అందించారు. కొత్తగూడెం పట్టణంలోని పాతకొత్తగూడెంలోని శ్రీనివాస్ గృహాన్ని సందర్శించి పరామర్శించిన అనంతరం రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దళిత, ప్రజా ఉద్యమాలను నిర్మించి ఎంతో సేవలందించిన శ్రీనివాస్‌ను ఆయన ద్వారా లబ్దిపొందిన వారు విస్మరించడం బాదాకరమని, ప్రజలకోసం పనిచేసే వ్యక్తులను ఆపదనలో ఉన్న సమయంలో ఆదుకోవాల్సిన భాద్యుత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీనివాస్ త్వరితగతిన కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

# విద్యుత్ సప్లయ్‌పై హామీ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ధర్మనగర్ గ్రామంలో గత 30 సంవత్సరాల నుంచి ఆదివాసీలు నివాసముంటున్నారు. వీరికి గత 12 సంవత్సరాల క్రిందట కరెంట్ వారు స్తంభాలు వేసి విద్యుత్ సప్లై ఇవ్వకుండా ఫారెస్ట్ శాఖ అభ్యంతరం తెలిపి నిలుపుదల చేశారు. ఈ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. సుమారు 72 మందికి ఓటరుగా, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, వంద రోజుల పని కార్డులు అన్ని ఉన్నాయి. వీరికి కనీస సౌకర్యాలైన విద్యుత్ , విద్య, మంచినీరు, రోడ్డు లేవు ఈవిషయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుని గురువారం ములకలపల్లి మండల సిపిఐ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో సాంబశివరావును కలిసి వినతి పత్రం అందించారు. వెంటనే ఆయన స్పందించి అశ్వరావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అలాగే పాల్వంచ రేంజ్ ఆఫీసర్‌తో మాట్లాడి విద్యుత్ లైన్ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. వారికి ధర్మనగర్ గ్రామం తరపున నుంచి ములకలపల్లి మండల సిపిఐ పార్టీ సమితి నుంచి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఓకే కుమార్, మడివి అర్జున్, సత్యం, చంద్రయ్య, సిద్దు, దేవా తదితరులు పాల్గొన్నారు.